క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం



పోలింగ్‌బూత్‌ను పరిశీలిస్తున్న ఆర్‌ఓ నూకరాజు

నెల్లిమర్ల: సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఐదు కౌంటర్లు అందుబాటులో ఉంచారు. మొత్తం 1906 మంది ఓటర్లు ఉండగా తొలిరోజు 587 మంది ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. వారిలో 128 మంది మహిళా ఓటర్లు కాగా మిగిలిన వారు పురుషులు. ఇప్పటికీ పోస్టల్ బ్యాలెట్ కోసం నమోదు చేసుకోని ఉద్యోగులు ఈ నెల 8వ తేదీ లోగా నేరుగా ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు పొందాలని ఆర్‌ఓ ఎం. నూకరాజు తెలిపారు. ఇదిలా ఉంటే విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా..

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను

విజయనగరం ఫోర్ట్: ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని విజయనగరం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను అన్నారు. నగరంలోని మెసానిక్ టెంపుల్‌లో కొప్పల వెలమ కులస్తుల తోర ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంపీగా గెలిపిస్తే జిల్లా సమస్యలపై పోరాడేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొప్పల వెలమ సంక్షేమ సంఘ ప్రతినిధులు బొత్స వరప్రసాద్, బి. సత్యనారాయణ, పి.స్వామినాయుడు, గోపాలరావు, రామారావు, దొగ్గ దేముడు, తదితరులు పాల్గొన్నారు.

వేపాడలో నేత్ర వైద్యశిబిరం



నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్ట్ రత్నం

వేపాడ: మండల కేంద్రం వేపాడలోని పాలకేంద్రం వద్ద శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్రవైద్యశిబిరం నిర్వహించారు. ఆప్తాలమిక్ రత్నం 62 మందికి నేత్ర పరీక్షలు చేసి 30మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. శిబిరం సమన్వయకర్త జోగారావు మాట్లాడుతూ శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారిని బస్సులో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించి, ఉచితంగా ఆపరేషన్ చేయించి, కళ్లద్దాలు అందిస్తామని తెలిపారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ గోపాలరావు

లక్కవరపుకోట: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్‌ఐ ఆర్.గోపాలరావు అన్నారు. ఎన్నికల కోడ్‌పై మండలంలోని దాసుళ్లపాలెం గ్రామస్తులకు ఆదివారం రాత్రి అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నడుచుకోవాల ని చెప్పారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



చీపురుపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీసు బృందాలు

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం చీపురుపల్లి పట్టణంలో ఎస్‌ఐ కె.కిరణ్‌కుమార్‌నాయుడు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ప్రశాంత ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తు సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ప్రజల్లో పంపించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని ఎస్‌ఐ చెప్పారు. ఎలాంటి వివాదాలు లేకుం డా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి గొడవలు, వివాదాల కు దిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండియన్ రైల్వే బెటాలియన్ ఫోర్స్ 60 మంది పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమం...

- చంద్రబాబు బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దు
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- నగరంలోని 43వ డివిజన్‌లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం



ఉడా కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమం అందిందని వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బూటకపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడని, ఎటువంటి పరిస్థితుల్లో ఆయన్ను నమ్మవద్దని సూచించారు. నగరంలోని 43వ డివిజన్ ఉడా కాలనీలో ఆదివారం నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా ప్రజా స్పందన అనూహ్యంగా లభించింది. మేయరు విజయలక్ష్మి, కోలగట్ల కుమార్తె డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల మహిళలు కోలగట్లకు హారతులిచ్చి, విజయ తిలకం దిద్ది ఆశీర్వదించారు. అనంతరం మీడియాతో జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో సాగిన సంక్షేమం, నియోజకవర్గంలో కోలగట్ల వీరభద్రస్వామి చేసిన అభివృద్ధిని ఆశీర్వదించి మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ అంటూ కల్లబొల్లి మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని.. వాటిని నమ్మవద్దని సూచించారు. గతంలో ఎన్నో అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిండా ముంచిన చరిత్ర చంద్రబాబుదేనని ఆరోపించారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ.. ప్రజాసేవకు అంకితమైన వారిని మరలా పాలకులుగా ఎన్నుకున్నట్లయితే ప్రజలకు మరింత మంచి చేకూరుతుందన్నారు. స్థానిక కార్పొరేటర్ దాసరి సత్యవతి మాట్లాడుతూ.. ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ వంతరం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వామి అంటే ఒక ధైర్యం... ఒక భరోసా



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



హాజరైన స్థానిక ప్రజలు

విజయనగరం: స్వామి అంటే ఒక ధైర్యం... స్వామి అంటే ఒక భరోసా... స్వామి అంటే ఒక హామీ..... అంటూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలోని 37వ డివిజన్ బీసీ కాలనీ.. 38వ డివిజన్ బొబ్బాదిపేట.. 39వ డివిజన్ ఆర్‌అండ్‌బీ జంక్షన్.. 42వ డివిజన్ కాళీఘాట్ కాలనీ.. 43వ డివిజన్ ఉడా కాలనీ ఫేజ్ 2 ప్రాంతాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వైఎస్సార్‌సీపీ నాయకులకు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందన్నారు. అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే కనిపిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలంటే మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. నగర మేయర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన సాగించారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్లు కడియాల రామకష్ణ, తొగురోతు సంధ్యారాణి, వింత ప్రభాకర్‌రెడ్డి, పిన్నింటి కళావతి, దాసరి సత్యవతి, పార్టీ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, బొబ్బాది త్రినాథరావు, బొబ్బాది విజయలక్ష్మి, నారాయణప్పడు, తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన ప్రచారం..



నగరంలోని 17వ డివిజన్‌లో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న, కోలగట్ల శ్రావణి

విజయనగరం: వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా ఆయన కుమార్తె, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కోలగట్ల శ్రావణి నగరంలోని 17వ డివిజన్ పుత్సలవీధిలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కోలగట్ల వీరభద్రస్వామి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. నగరాన్ని సరికొత్తగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం గొప్ప విషయమని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆశపు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ జగనన్న కోసం మేము సిద్ధం



చెల్లూరులో జగనన్న కోసం మేము సిద్ధం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయనగరం రూరల్: వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు జగనన్న కోసం మేము సిద్ధం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండలంలోని చెల్లూరు, బడుకొండపేట, గొల్లలపేట గ్రామ సచివాలయాల పరిధిలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలోని అంశాలను వారికి వివరించారు. చంద్రబాబునాయుడు మోసపూరిత హామీలను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బూర రామునాయుడు, ఎంపీటీసీ సభ్యులు రమణ, భాస్కరరాజు, బోదల అప్పలకృష్ణ, వేణు, కార్యకర్తలు ఆది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి



గాంధీనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న చిక్కాల సాంబశివరావు,తదితరులు



థామస్‌పేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్లు

నెల్లిమర్ల: జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి మళ్లీ వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు చిక్కాల సుమతి, ఇడదీసి శ్రీను, మహంతి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

14,15 వార్డుల్లో....

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, సంక్షేమంతో పాటు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలించాలని కౌన్సిలర్లు జానా సంధ్యారాణి, మైపాడ ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానాప్రసాద్ కోరారు.14,15 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, బైరెడ్డి నాగేశ్వరరావు, తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దొరబాబు, బంగారు రాము, పి. ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి

- నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు



సభలో పాల్గొన్న ప్రజలు

డెంకాడ: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేసి అందరివాడుగా పేరుగాంచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గుండాలపేట, చింతలవలస, మోదవలస గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేగా తాను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. వలంటీర్ల ద్వారా అవ్వాతాతలకు, ఇతర పింఛన్‌దారులకు ఇంటి వద్దే పింఛన్ డబ్బులు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఇంటివద్దకే పింఛన్ రావాలంటే జగనే సీఎం కావాలని పిలుపునిచ్చారు. చింతలవలస రైతులకు పాసు పుస్తకాల సమస్య ఉంది, ఇప్పటికి 80 శాతం పని పూర్తయిందని, మిగిలిన పని పూర్తిచేసి మరికొద్ది రోజుల్లో పుస్తకాలు అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలియజేయాలని కోరారు. ప్రచార కార్యక్రమాల్లో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, యువజన నాయకుడు బడ్డుకొండ ప్రదీప్, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కనకల రామారావు, బోని అప్పలనాయుడు, బుగత రమణ, పిన్నింటి సత్యారావు, గద్రేటి అప్పన్న, కిట్టు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి..



రెల్లివలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ : సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని రెల్లివలసలో ఎన్నికల ప్రచారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ఏకై క పార్టీ వైఎస్సార్‌సీపీయేనని స్పష్టం చేశారు. జనబలం ఉన్న జగనన్నను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో అన్ని పార్టీలు కూటమిగా జత కట్టాయని.. అయినా ప్రజలు వారిని విశ్వసించడం లేదన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను శతశాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు ఇంటివద్దే అందాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకోవాలని సూచించారు. జనసేన అభ్యర్థి లోకం మాధవి 2019 ఎన్నికలలో పోటీచేస్తే 7300 ఓట్లు వచ్చి డిపాజిట్ దక్కలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే అమెరికా వెళ్లి, మళ్లీ ఇప్పుడు వచ్చి ప్రజా సేవ చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర, వైఎస్సార్‌సీపీ నాయికులు బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దన రావు, అల్లాడ రమేష్, ఎస్. సత్యనారాయణరాజు, దాడిశెట్టి త్రినాథరావు, గుజ్జు సురేష్‌రెడ్డి, మహంతి లక్ష్మణరావు, కోట్ల రఘు, పట్టెపు శ్రీనివాసరావు, ఎం కె మోహన్, ఇజ్జిరోతు రామునాయుడు, దౌలెట్టి గణేష్, చాపల సత్తిబాబు, శాంతాటి శ్రీనివాసరావు, కొత్తకోట శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార సభకు హాజరైన జనసందోహం